www.prajaswaramdaily.com

# ప్రజాస్వరం

PRAJASWARAM

తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి : 17 | సంచిక : 305 | పేజీలు : 5 | వెల : 1

Circulated By : Hyderabad- Medak - Sangareddy - Nalgonda - Warangal - Nizamabad- Vijayawada- Guntur - Vizag - Adilabad- kurnool | సోమవారం 15-07-2024

MHR TV

www. mhrtv.com



- తెలంగాణలో రీ ఎంట్రీకి చంద్రబాబు వ్యూహాలు
- పార్టీని బలోపేతం చేయడంపై ఫోకస్
- ఏపీలో గెలుపుతో తమ్ముళ్ల జోష్
- ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డితో హైదరాబాద్‌లో మీటింగ్
- బాబును కలిసిన వివిధ పార్టీల నేతలు
- ఇదంతా బీజేపీ పొలిటికల్ గేమ్ అంటూ కాంగ్రెస్ ఆరోపణలు
- మళ్లీ సెంటిమెంట్ అస్త్రాన్ని ఎక్కుపెట్టాలని బీఆర్ఎస్ యోచన


# సైకిల్ చక్రం తిప్పేనా..?

**హైదరాబాద్, జూలై 14, (ప్రజాస్వరం):** తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉనికి ఇప్పుడు లేదు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడు కూడా లేడు. కార్యవర్గం కూడా లేదు. అంటే ఓ రకంగా తెలంగాణ టీడీపీ అచేతన స్థితిలో ఉంది. కానీ ఏపీలో ఘన విజయం సాధించి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత హైదరాబాద్ వచ్చిన చంద్రబాబుకు టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. చంద్రబాబునాయుడు టీడీపీ ఆఫీసులో మీటింగ్ పెట్టి పార్టీని బలోపేతం చేస్తామని ప్రకటించారు. చంద్రబాబు పర్యటనపై బీఆర్ఎస్ ఎలాంటి స్పందన అధికారికంగా వ్యక్తం చేయలేదు. కానీ బీఆర్ఎస్ సోషల్ మీడియా మాత్రం అగ్రెసివ్ గా స్పందించింది. చంద్రబాబుపై ఆరోపణల మీద ఆరోపణలు చేసింది. సెంటిమెంట్ రాజకీయాలను ప్రారంభించేశారు. అయితే అనూహ్యంగా కాంగ్రెస్ బహిరంగంగా ఆరోపణలు చేయడం ప్రారంభించింది. కాంగ్రెస్ ను బలహీనం చేసే ప్రయత్నంలోనే బీజేపీ వ్యూహంలో భాగంగానే చంద్రబాబు తెలంగాణలో అడుగు పెట్టారని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ గేమ్ స్టార్ట్ చేసిందని టీడీపీని ముందుపెట్టి బీజేపీ పొలిటికల్ గేమ్ ఆడుతోందని టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గాంధీభవన్‌లో ప్రస్ మీట్ పెట్టి మరీ విమర్శించారు. . తెలంగాణను కబ్జా చేసే ప్రయత్నం జరుగుతోందని.. ఈ విషయంలో కాంగ్రెస్ కేడర్ అలర్ట్‌గా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సీఎం హోదాలో చంద్రబాబు తెలంగాణలో





అడుగుపెట్టి చంద్రబాబు రెండు కళ్ల సిద్ధాంతంలో రాజకీయం మొదలు పెట్టారని.. కాంగ్రెస్‌ను దెబ్బకొట్టేందుకు టీడీపీ, జనసేనను బీజేపీ రంగంలోకి దింపిందన్నారు. చంద్రబాబు పావుగా వ్యవహరిస్తున్నాడని.. ఏపీలో చేసిన పొలిటికల్ గేమ్‌ను తెలంగాణలో ఆడాలనుకుంటున్నారని ఆరోపించారు. విభజన సమస్యల పేరుతో చంద్రబాబు మిగతా 2 లో..

# తక్కువ ఖర్చు ఎక్కువ ఆయకట్టు



- పెండింగ్ ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి నజర్
- ఇంజినీరింగ్, ఇరిగేషన్ శాఖలతో పలుమార్లు సమావేశాలు
- గోదావరి, కృష్ణా బేసిన్ స్థితిగతులపై ఆరా
- మేయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు నిర్మించేందుకు చర్యలు
- నీల్వాయి, పింప్రి, సదర్మట్ ప్రాజెక్టులు, పాలెం, మత్తడి, ఎస్ఆర్ఎస్పీ స్టేజీ 2 లను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయం

**హైదరాబాద్, జూలై 14 (ప్రజాస్వరం ) :** రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు. ఇప్పటికే నిధులు ఖర్చు పెట్టినవి.. అసంపూర్తిగా ఉన్నవి.. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. వీటిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. అటు గోదావరి బేసిన్‌తో మిగతా 2 లో..




## చెన్నైలో ఎన్‌కౌంటర్

బీఎస్పీ చీఫ్ ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య కేసులో కీలక నిందితుడు హతం

కస్టడీ నుంచి పారిపోతుండగా పోలీసుల కాల్పులు.. మృతి | 3

విలేకరులు కావలెను

ప్రజాస్వరం

పదిహేడు సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో విశిష్ట సేవలందిస్తూ అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజాస్వరం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్ చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

సెల్ : 800 860 9999



పార్టీని మరోసారి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు

ప్రస్తుత గడ్డు పరిస్థితుల నుంచి బయటపడాలంటే ఇదొక్కటే మార్గమనే భావన

కాంగ్రెస్ లోకి వలసలతో కార్యకర్తల్లో నైరాశ్యం

ఎన్నికలకు ముందు చేపడితే ప్రయోజనం ఉంటుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం

# కేటీఆర్ పాదయాత్ర..?

## సోషల్ మీడియాలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

**హైదరాబాద్, జూలై 14, (ప్రజాస్వరం):** భారత రాష్ట్ర సమితిని మరోసారి బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. ఇందులో భాగంగా ఆయన పాదయాత్ర చేస్తారనే ప్రచారం జరుగుతోంది. త్వరలో తెలంగాణలోని అన్ని నియోజకవర్గాలను కలుపుతూ కేటీఆర్ పాదయాత్ర చేస్తారని సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నేతలు ప్రచారం ప్రారంభించారు. ప్రస్తుతం ఓటమి బాధలో బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. కొంత మంది పార్టీలు వదిలి వెళ్లిపోతున్నారు. ఇలాంటి సమయంలో బీఆర్ఎస్ కు భారీ యాక్టివిటీ ఉండాలని.. కీలక నేతలు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలన్న అభిప్రాయం ఆ పార్టీ క్యాడర్ లో ఉంది. ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు పాదయాత్ర పెద్ద అస్త్రం . ప్రతి సారి ఎన్నికల సీజన్ కు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో కీలక నేతలు పాదయాత్రలు చేస్తూనే ఉన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు, జగన్, షర్మిల, మిగతా 2 లో..






తనకు తెలియకుండా చేర్చుకోవడంపై అలక

వరంగల్ రాజకీయాల్లో అలజడి

కొత్త నేతలను సురేఖ దూరం పెడుతున్నారనే ఆరోపణలు

సీఎం ముఖ్యమంత్రి సైతం మందలించినట్టు సమాచారం

# కొండా సురేఖా.. నారాజ్

## కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీ సారయ్య

**వరంగల్, జూలై 14, (ప్రజాస్వరం):** బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు రాత్రికి రాత్రే కాంగ్రెస్ పార్టీలో చేరిపోతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో ఆ పార్టీ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కాంగ్రెస్ గూటికి చేరారు. రెండు నెలలుగా సారయ్య పార్టీ మారుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. సారయ్య చేరిక తో వరంగల్ లో రాజకీయ అలజడి మొదలైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకుడిగా, మాజీ మంత్రిగా, ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న బస్వరాజు సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మిగతా 2 లో..




అమెరికా మాజీ అధ్యక్షుడిపై హత్యాయత్నం

చెవికి గాయం.. తప్పిన ప్రాణాపాయం

ఖండించిన ప్రెసిడెంట్ బైడెన్, అన్ని పార్టీల నేతలు

ప్రజాస్వామ్యంలో హింసకు చోటులేదు : భారత ప్రధాని | 5

# ట్రంప్ పై కాల్పులు

## మహిళా సంఘాలకు మహర్దశ | 2

వ్యాపారవేత్తలుగా మార్చేందుకు సర్కారు కృషి

ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పథకాలు

బ్యాంకుల్లో రుణాలు ఇప్పించేందుకు చర్యలు





- వ్యాపారవేత్తలుగా మార్చేందుకు సర్కారు కృషి
- ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి
- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపు
- బ్యాంకుల్లో రుణాలు ఇప్పించేందుకు చర్యలు
- ప్రతి జిల్లాలో 500 మందికి పాడి పశువులు
- నాటుకోళ్ల పెంపకానికి ఒకొక్కరికీ రూ. 15 వేలు
- కోళ్ల ఫారాల ఏర్పాటుకు రూ.2 లక్షల91వేల లోన్

# మహిళా సంఘాలకు మహర్దశ

**హైదరాబాద్, జూలై 14, (ప్రజాస్వరం) :** మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, కీలక ప్రాంతాల్లో మహిళా సంఘాలతో తెలంగాణ వంటకాల అమ్మకం దుకాణాలు ప్రారంభించిన ప్రభుత్వం గ్రామీణ మహిళల ఆదాయ వనరలు పెంచే దశగా చర్యలు చేపట్టింది. వారితో నాటుకోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు, పాడి ఉత్పత్తులు విక్రయ కేంద్రాలు, సంచార చేపల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయించనుంది. బ్యాంకుల ద్వారా వారికి ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది.తెలంగాణలో మహిళా సంఘాలకు మహర్దశ పట్టనుంది. ఇప్పటికే డ్వాక్రా సంఘాలకు రుణాలు అందించడం, వడ్డీ రాయితీలతో వారి కాళ్లపై వారు నిలదొక్కుకునేలా చేయూత అందించిన ప్రభుత్వం...వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మరో కీలక ముందడుగు వేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళాల ఆదాయం పెంచే మార్గాలను అన్వేషిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో నాటుకోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు ఏర్పాటుతోపాటు పాడి ఉత్పత్తులు, చేపల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థికంగా అండగా నిలవాలని నిర్ణయించింది. ఈ మేరకు బ్యాంకులతో చర్చించి మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించనుంది.

ఆసక్తి, అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి జిల్లాకు 500 మంది డ్వాక్రా సభ్యులకు పాడి పశువులు అందజే యనున్నారు. దీనికి నాలుగున్నర కోట్లు ఖర్చు కానుంది. ఒక్కొక్క సభ్యురాలికి ఒకటి లేదా రెండు పాడి గేదెలను అందజేయనున్నారు. దీనికోసం లక్ష రూపాయలు రుణం ఇవ్వనున్నారు. పశువులు మేపుకునేందుకు అనువైన ప్రాంతం ఉన్న వారికే వీటి ని మంజూరు చేయనున్నారు. నాటుకోళ్ల పెంపకం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడానికి ప్రభుత్వం సాయం అందించనుంది. ఒక్కో జిల్లాకు 3 కోట్లతో రెండు వేల డ్వాక్రా గ్రూప్ సభ్యురాళ్లకు నాటుకోళ్లను అందించనున్నారు. దీనికోసం ఒక్కొక్కరికీ 15వేల రూపాయల రుణం అందజేస్తారు. వీటి ద్వారా దాదాపు 100 వరకు నాటు కోళ్ల పిల్లలను తెచ్చి పెంచుకునే అవకాశం ఉంది. వీటితోపాటు కోళ్ల ఫారాలు పెట్టుకునేందుకూ ఆర్థికసాయం చేయనున్నారు. ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఒక్కో యూనిట్‌కు రెండు లక్షల 91వేల రూపాయలు రుణం అందించనున్నారు. సొంతంగా స్థలం ఉండి షెడ్డు వేసుకుని ఫారం ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొచ్చే డ్వాక్రా గ్రూప్ సభ్యురాళ్లకు వీటిని మంజూరు చేయనున్నారు. కోళ్ల ఫారం నిర్వహణపైనా వీరికి శిక్షణ ఇవ్వనున్నారు.

అలాగే చేపల విక్రయ కేంద్రాల ఏర్పాటుకు సైతం ప్రభుత్వం రుణం మంజూరు చేయనుంది. పాల విక్రయ కేంద్రాలను సైతం మండ లానికి ఒకటి చొప్పున మహిళా సంఘాలకు అందజేయ నున్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, సినిమా థియేటర్లు, రైతు బజా ర్లు ఉండే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసుకునేందుకు అవ కాశం కల్పిస్తారు. ఒక్కో యూనిట్‌కు లక్షా 90వేల రూపాయల రుణం ఇవ్వనున్నారు. డ్వాక్రా సంఘాలకు ఉమ్మడి ఏపీలోనూ ప్రభుత్వాలు సాయం అందించాయి. మహిళలు ఆర్థికంగా నిల దొక్కునేందుకు వారితో కుట్టుపరిశ్రమలు ఏర్పాటు చేయిం చారు.అలాగే డ్వాక్వా ఉత్పత్తుల విక్రయాలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రోత్సహించారు. గేదెలు కొనుగోళ్లు రుణాలు, గొర్రెల పెంపకానికి సాయం వంటివి చేశారు. మళ్లీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కార్ మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు సాయం చేస్తున్నారు.

# సైకిల్ చక్రం తిప్పేనా..?

(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణలో ఎంటరయ్యారన్నారు. నిజానికి విభజన సమస్యల పరిష్కారం కోసం.. కాంగ్రెస్ పార్టీ సీఎం అయిన రేవంత్ రెడ్డినే ఆహ్వానించారు. అయినా ఇందులో కుట్ర ఉందని జగ్గారెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో టీడీపీ మూలాలున్న నేతలు.. ముఖ్యంగా సీనియర్ నేతలు చాలా మంది ఉన్నారు. వీరంతా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంలో ప్రత్యేకంగా కలిశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్ చంద్రబాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వీళ్లే కాకుండా మరికొందరు ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందగౌడ్, మాగంటి గోపి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు కూడా చంద్రబాబుతో కలిసినట్లు రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కానీ ఫొటోలు బయటకు రాలేదు. అందరూ మాజీ టీడీపీ నేతలే. అయితే వీరు టీడీపీలో చేరుతారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఎందుకంటే రాజకీయంగా ఏ పార్టీలో ఉన్నా చాలా మంది నేతలు టీడీపీ అధినేత చంద్రబాబుపై ప్రత్యేకమైన అభిమానం చూపిస్తారు. తెలంగాణలో ఉన్న ప్రత్యేకమైన రాజకీయ పరిస్థితుల వల్లనే తాము టీడీపీని వీడాల్సి వచ్చిందని.. అంతకు మించి టీడీపీపై చంద్రబాబుపై ఎలాంటి వ్యతిరేకత లేదని చెబుతూ ఉంటారు. ఇలాంటి వారంతా చంద్రబాబును కలిశారు. కానీ వారిది మర్యాదపూర్వక భేటీనేననిచెబుతున్నారు. మళ్లీ టీడీపీలో చేరాలన్న లేదా చేరుతామన్న ఆలోచనను వారు వ్యక్తం చేయలేదు. తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తామని చెబుతున్నారు కానీ ఇంకా ఎలాంటి కార్యాచరణ ప్రకటించలేదు. స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని అంటున్నారు కానీ అధ్యక్షుడి నియామకం విషయంలోనూ నిర్ణయం తీసుకోలేదు.చంద్రబాబు హైదరాబాద్‌లో బలప్రదర్శన చేయడంతో బీఆర్ఎస్ సోషల్ మీడియా అగ్రెసివ్ గా స్పందించింది.

చంద్రబాబు తెలంగాణపై దాడికి వస్తున్నారని గతంలో అన్యాయం చేశారని ఆన్ లైన్ వార్ ప్రారంభించారు. బీఆర్ఎస్ పరాజయానికి తెలంగాణ సెంటిమెంట్ అడుగంటిపోవడమే కారణమని.. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మార్చడమే కారణమని ఆ పార్టీ నేతలు ఓ క్లారిటీకి వచ్చారు. ఇప్పుడు మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ ఆయుధం తెచ్చుకోవాలంటే.. టీడీపీ ఎంట్రీని ఉపయోగించుకోవాలన్న నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అయితే ఓ వైపు టీడీపీపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ఎటాక్ చేస్తున్న సమయంలో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చంద్రబాబుతో సమావేశం అయ్యారు. తెలంగాణ రాజకీయాల్లో చంద్రబాబు ఎంట్రీ కొన్ని రకాల మార్పులకు కారణం అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అది బీఆర్ఎస్ కు ప్లస్ అవుతుందా లేదా మైనస్ అవుతుందా అన్నదానిపై ఇంకా లెక్కలు తేలలేదు. అందుకే బీఆర్ఎస్ అగ్రనేతలు అధికారికంగా స్పందించలేదు. కానీ టీడీపీని బూచిగా చూపించే రాజకీయంలో గతంలో బీఆర్ఎస్ ఘన విజయాల్ని



సాధించింది.

ఈ సారి అలాంటి పరిస్థితులకు అవకాశం వస్తే బీఆర్ఎస్ ఉపయోగించుకుంటుంది. కానీ ఇప్పుడా పరిస్థితి ఉందా లేదా అన్నది కీలకం. అదే సమయంలో తెలంగాణలో తమకు టీడీపీతో పొత్తులు ఉన్నాయని బీజేపీ చెప్పడం లేదు. గ్రేటర్ ఎన్నికల్లో అయినా పోటీ చేస్తామని చెప్పడం లేదు. చివరికి జనసేనతో అయినా కలసి నడుస్తామని చెప్పడం లేదు. ఏపీలో టీడీపీ అధికారంలో ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఇలాంటి సమయంలో తెలంగాణలో టీడీపీని ఊపిరి పోసే ప్రయత్నం చేస్తే రాజకీయంగా ఎలాంటి మలుపులు తిరుగుతాయన్నది ఆసక్తికరమే. టీడీపీ బల పడిపోయి ఏకాఏకిన అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. కానీ ఆ పార్టీకి గట్టి ప్రజెన్స్ ఉంది. కార్యకలాపాలు గట్టిగా నిర్వహిస్తే సానుభూతిపరులు ఓటు వేసే అవకాశం ఉంటుంది. సామాజికవర్గ పరంగా ఓసీల్లో కొన్ని వర్గాలు, బీసీల్లో కొన్ని వర్గాలు టీడీపీకి ఇప్పటికీ సానుభూతిపరులుగా ఉన్నారు. కానీ ఆ ఓట్లు విజయానికి సరిపోవు. కానీ కూటమిగా మారితే మాత్రం అవి గేమ్ చేంజర్ అయ్యే అవకాశాలున్నాయి. ఈ విషయం తెలిసే జగ్గారెడ్డి కాంగ్రెస్ ను బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారని కాస్త ఆలస్యంగా స్పందించారని అనుకోవచ్చు. మొత్తంగా చంద్రబాబు మరోసారి సెంటరాఫ్ ఎట్రాక్షన్ అయ్యారు. ఆయన తీసుకునే నిర్ణయాలు మరిన్ని మార్పులకు కారణమయ్యే అవకాశాలు ఉన్నాయి.





హైదరాబాద్.. ప్రజాభవన్ లోని నల్ల పోచమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హైదరాబాద్ జూలై 14 (ప్రజాస్వరం)

# తక్కువ ఖర్చు.. ఎక్కువ ఆయకట్టు



(మొదటి పేజీ తరువాయి)
పాటు ఇటు కృష్ణా బేసిన్‌లో అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టుల వివరాలన్నీ ఇరిగేషన్ ఇంజనీర్ల నుంచి ఆరా తీశారు.రైతులకు సాగునీటిని అందించాలంటే ఆయకట్టు భూములకు నీళ్లను పారించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేండ్లలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్ హౌజులకే పరిమితమయ్యాయి. భారీగా అప్పులు తెచ్చి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించటం తప్ప మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టుకు నీటిని అందించే కాల్వలు నిర్మించకుండానే వదిలేసింది. అదే తరహాలో గత ప్రభుత్వం చేపట్టిన చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఇటీవల పలు దఫాలుగా ఈ ప్రాజెక్టులపై చర్చించిన ముఖ్యమంత్రి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు, వీలైనంత తొందరగా సాగునీటిని అందించేందుకు వీలున్న ప్రాజెక్టులను చేపడితే రైతులకు మేలు జరుగుతుందని, అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా గోదావరి బేసిన్‌లో ఉన్న నీల్వాయి ప్రాజెక్ట్, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్ఆర్ఎస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని, దాదాపు 48 వే ల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని ఇరిగేషన్ విభాగం అంచనాలు రూపొందించింది. తక్కువ నిధులతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల పనులను వీలైనంత తొందరగా పూర్తి చేపట్టాలని, వచ్చే ఏడాది 2025 మార్చి నాటికి వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు వీలుగా నిర్ణీత గడువు నిర్దేశించుకోవాలని, ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. నీల్వాయి ప్రాజెక్ట్ ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నిర్మల్ జిల్లా, పాలెం వాగుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, ఎస్సారెస్పీ స్టేజీ 2తో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగాం, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుంది.

# రేవంత్ క్షమాపణలు చెప్పాలి

## నిరుద్యోగ యువతపై నోటికొచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటు

## మండిపడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, జూలై 14 (ప్రజాస్వరం):** సీఎం రేవంత్ నిరుద్యోగ యువకులు విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ తన అడ్డగోలు వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని, యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ నిర్లక్ష్యంగా, నిర్లజ్జగా ముఖ్యమంత్రి తన స్థాయికి దిగజారి, అత్యంత దివాళకోరుతనంతో మాట్లాడారని మండిపడ్డారు. నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తున్న మోతీలాల్ ని అవమానించేలా మాట్లాడారని, అశోక్ నగర్ కోచింగ్ సెంటర్లకు వెళ్లి ఉద్యోగాలు సంపాదించుకున్న రేవంత్ రెడ్డి అదే కోచింగ్ సెంటర్లను, వారిని అవమానించేలా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. అందుకే ఈరోజు తెలంగాణ యువత భగ్గుమంటున్నదని, మమ్మల్ని దించి మిమ్మల్ని గద్దెనెక్కించిన అదే యువత ఈరోజు మిమ్మల్ని ప్రశ్నిస్తున్నదని అన్నారు. 8 నెలల్లో ఇప్పటిదాకా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వని మీరు మిగిలిన నాలుగు నెలల్లో ఏవిధంగా రెండు లక్షల నోటిఫికేషన్లు ఇస్తారో చెప్పాలి డిమాండ్ చేశారు. మిమ్మల్ని వదిలిపెట్టము... క్షేత్రంలో నిలదీస్తాం విద్యార్థులతో నిరుద్యోగులతో కలిసి కొట్లాడుతామని హెచ్చరించారు. ఇది రాజకీయ పార్టీల సమస్య కాదు... లక్షలాదిమంది యువతకు సంబంధించిన అంశమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి ఈగోకి, బేషజాలకు పోకుండా నిర్ణయం తీసుకోవాలని సలహా ఇచ్చారు. కండకావరంతో మాట్లాడడం రేవంత్ రెడ్డి ఆపాలని, విద్యార్థులపై చేసిన తన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని, రాజకీయ నిరుద్యోగులుగా యువతను రెచ్చగొట్టిన రాజకీయ శక్తులు ముమ్మాటికే రేవంత్, రాహుల్ గాంధీలే నని ఎద్దేవా చేశారు. గతంలో ఏ పరీక్ష రాస్తుండని రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి నిరుద్యోగులతో దీక్ష చేసిందో చెప్పాలన్నారు. అశోక్ నగర్ లోని విద్యార్థులను సన్నాసులు అంటున్న రేవంత్... మీరు సన్నాసులా... రాహుల్ గాంధీ సన్నాసులా అనే విషయం తేల్చుకోవాలన్నారు.అశోక్ నగర్ లో.. యూనివర్సిటీలో పిల్లలను ఈడ్చుకుపోతున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే మాట్లాడుతున్నాడని, ఆయన ముఖ్యమంత్రిని అనే విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడితే ఆయనకే మంచిదని హితవు పలికారు. రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగాల పైన, నోటిఫికేషన్ల పైన, జాబ్ క్యాలెండర్ పైన శ్వేత పత్రం ప్రకటించాలన్నారు. నిరుద్యోగులు అడుగుతున్న డిమాండ్లను వెంటనే సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని, గ్రూప్ 1 మెయిన్స్ రేషియోను 1:100 గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని మేరకు నెరవేర్చాలన్నారు.

# కేటీఆర్ పాదయాత్ర..?

(మొదటి పేజీ తరువాయి)
లోకేష్ వరకూ పాదయాత్రలు చేశారు. వారు పాదయాత్రలు చేసినప్పుడల్లా మంచి ఫలితాలు సాధించారు. అయితే షర్మిల మాత్రం రెండు సార్లు పాదయాత్రలు చేసినా ప్రయోజనం పొందలేకపోయింది. అయితే, అది అందరికీ వర్కవుట్ అయ్యే సూచనలు లేవు. షర్మిల తెలంగాణ మొత్తం పాదయాత్ర చేశారు కానీ.. కనీసం తనకైనా డిపాజిట్ వస్తుందన్న గ్యారంటీ లేకపోవడంతో కాంగ్రెస్ కు



మద్దతు ప్రకటించి తర్వాత కాంగ్రెస్ లో విలీనం అయిపోయారు. బీజేపీ నేత బండి సంజయ్ కూడా విడతల వారీగా పాదయాత్ర చేశారు కానీ కీలక సమయంలో ఆయనను టీ బీజేపీ చీఫ్ పదవి నుంచి తప్పించడంతో పాదయాత్ర ఆగిపోయింది. బీజేపీ కూడా మంచి ఫలితాలు అసెంబ్లీ ఎన్నికల్లో సాధించలేకపోయింది. ఏపీలో నారా లోకేష్ చేసిన యువగళం పాదయాత్ర టీడీపీకి అధికారాన్ని దగ్గర చేసిందని అనుకోవచ్చు. ప్రస్తుతం బీఆర్ఎస్ ఉన్న గడ్డు పరిస్థితుల్లో కేటీఆర్ కూడా పాదయాత్ర చేయాలని ఆ పార్టీ క్యాడర్ కోరుకుంటోంది. పాదయాత్రలు చేస్తే మంచి ఫలితాలు వచ్చిన చరిత్ర ఉండటంతో కేటీఆర్ కూడా అదే తరహాలో పాదయాత్ర చేస్తే బాగుంటుందని బీఆర్ఎస్ క్యాడర్ ఆలోచన. అందుకే ఆయనపై ఒత్తిడి పెంచేందుకు సోషల్ మీడియా ద్వారా ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. కానీ ఇప్పుడే అలాంటి ప్రయత్నాలు చేయలేమని.. ఎన్నికలకు ఏడాది లేదా ఏడాదిన్నర ముందు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. ప్రస్తుతం కవిత బెయిల్ పిటిషన్లపై ఎలా ముందుకెళ్లాలన్న అంశంపై కేటీఆర్ న్యాయనిపుణులతో చర్చలు జరుపుతున్నారు.

# కొండా సురేఖా.. నారాజ్

(మొదటి పేజీ తరువాయి)
సారయ్య 1999 నుండి 2009 వరకు వరుసగా మూడుసార్లు గెలిచారు. 2009 నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మంత్రిగా చేశారు. 2014 ఎన్నికల్లో బీఅర్ ఎస్ అభ్యర్థి కొండా సురేఖ చేతిలో ఓడిపోయారు. అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా 2016లో బీఅర్ఎస్ లో చేరారు. 2018 ఎన్నికల్లో టిక్కెట్ వస్తుందనుకున్నాను. సిట్టింగ్ ఎమ్మెల్యే కొండా సురేఖ, సారయ్య ను కాదని అప్పటి మేయర్ నరేందర్ కు వరంగల్ తూర్పు టిక్కెట్ ఇచ్చారు. దీంతో సురేఖ తిరిగి కాంగ్రెస్ లోకి వెళ్ళగా. సారయ్యకు 2020 లో కేసీఆర్ గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ ఇచ్చారు. రాష్ట్రంలో



కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సారయ్య సొంత గూటికి చేరుకున్నారు. సారయ్య కాంగ్రెస్ లో చేరికతో రాజకీయ అలజడి మొదలైంది.

వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కొండా సురేఖ మంత్రిగా ఉన్నారు. ఆపరేషన్ ఆకర్ష్ లో భాగంగా బీఅర్ ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి నేతలు క్యూ కడుతున్నారు. మంత్రి సురేఖ చేరికలపై అసంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు బహిరంగంగానే మాట్లాడుతున్నారు. సొంత నియోజకవర్గ వరంగల్ తూర్పుతో పాటు కొండ సురేఖ పాత నియోజకవర్గం పరకాలలో తనకు తెలియకుండా ఎలా పార్టీలో కి చేర్చుకుంటారని గుర్రుగా ఉన్నారు. ఇదే సమయంలో సారయ్య కాంగ్రెస్ లో చేరడంతో కొండా సురేఖ అంతర్మథనంలో పడింది. ఇప్పటికే సురేఖ కొత్తగా వచ్చిన నేతలను కలుపుకొని పోకపోవడం, దూరంగా పెట్టడంతో రాజకీయ దుమారం కొనసాగుతుంది. కొండా సురేఖ తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అసంతృప్తి తో ఉన్నారట. ఇదే సమయంలో బసవరాజ్ సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తూర్పు నియోజకవర్గంలో రాజకీయ అలజడి మొదలైందని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి సైతం అనేకసార్లు కొండ దంపతులను మందలించినట్టు సమాచారం. సారయ్యను సైతం కొండా సురేఖకు తెలియకుండానే పార్టీలోకి తీసుకువచ్చారనే ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగర పర్యటన రోజే సారయ్య చేరిక ఖరారైంది. ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి సారయ్యతో మంతనాలు జరిపారు. బస్వరాజు సారయ్య వరంగల్ తూర్పు నియోజకవర్గం తోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంచి పట్టున్న నాయకుడు. హంగు ఆర్భాటాలని లేని నాయకుడిగా నిత్యం ప్రజల్లో ఉండే నేతగా సారయ్య కు మంచి గుర్తింపు ఉంది.



# కొబ్బరిపాల టీతో ఆరోగ్యం





**కొబ్బరి పాలతో చేసే టీ వల్ల ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో.. ఈ టీని తయారు చేసే విధానం ఏమిటో తెలుసుకుందాం.**

టీలో ఎన్నో వైరైటీలు ఉన్నాయి. మిల్క్ టీ, లెమన్ టీ, గ్రీన్ టీ , బ్లాక్ టీని వీటి గురించి మనకు తెలుసు. ఇంట్లో తయారు చేసుకుంటాం. లేదంటే టీ స్టాల్‌కి వెళ్లి తాగుతాం. కానీ మీరెప్పుడైనా కొబ్బరి పాల టీ తాగారా? మీకు దీని గురించి తెలియకుంటే.. మేం చెబుతాం. ఖచ్చితంగా ఒకసారి తాగి చూడండి. ఆ తర్వాత పదే పదే తాగుతారు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. మిల్క్ టీ కంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. సాధారణంగానే కొబ్బరి పాలు చాలా ఆరోగ్యకరమైనవి. అందువల్ల వాటితో టీ తయారు చేసి తాగితే ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదు. ఎండాకాలంలో కొబ్బరి నీళ్లు తాగడం చాలా ఆరోగ్యకరం. ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతుంది. డీహైడ్రేషన్ సమస్యను తగ్గిస్తుంది. మరి కొబ్బరి పాలతో చేసే టీ వల్ల ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో.. ఈ టీని తయారు చేసే విధానం ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.

**కొబ్బరి పాల టీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు:**

ప్రెస్‌వైర్ 18.కామ్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం.. కొబ్బరి పాలను గ్రీన్ లేదా బ్లాక్ టీతో కలిపి తయారు చేసిన కెఫిన్ కలిగిన పానీయమే కొబ్బరి టీ. కొబ్బరిని ఎక్కువగా పండించే ఉష్ణమండల ప్రాంతాలలో నివసించే ప్రజలు ఈ పానీయాన్ని తయారు చేస్తారు. కొబ్బరి పాలలో సంతృప్త కొవ్వు పుష్కలంగా ఉంటుంది. ఇందులో లారిక్ యాసిడ్, మెగ్నీషియం, ఐరన్, విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ మొదలైనవి అధిక స్థాయిలో ఉంటాయి. అందువల్ల కొబ్బరి టీ తాగితే ఆరోగ్యానికి మంచిది.

**మాంసానికి బదులుగా ఇవి తింటే గుండె జబ్బులు దూరం.. తెలుసుకోండి**



మీరు కొబ్బరి పాల టీకి గ్రీన్ టీ బ్యాగ్‌లను కలిపినప్పుడు.. అందులో పాలీఫెనోలిక్ సమ్మేళనాలు, ఇతర క్రియాశీల పదార్థాలు కూడా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తాయి. ఆయుర్వేదంలో కొబ్బరి పాలను ఎన్నో పోషక విలువలు కలిగినవిగా పరిగణిస్తారు. ఇందులో హైపర్లిపిడెమిక్‌ను సమతుల్యం చేసే మూలకాలు ఉంటాయి. కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అందువల్ల ఇది చర్మానికి మేలు చేస్తుంది. చర్మం నిగారింపును సంతరించుకుంటుంది. కొబ్బరి టీ తాగితే యవ్వనం పెరుగుతుంది. దీర్ఘకాలం పాటు అందాన్ని కాపాడుతుంది. మీరు ఒకవేళ బరువు తగ్గాలని భావివిస్తుంటే.. కొబ్బరి పాల టీ తాగండి. కొబ్బరి నీళ్లలాగే ఈ టీ కూడా బరువు తగ్గడంలో దోహదపడుతుంది. బరువు పెరగడానికి కారణమయ్యే కొవ్వును నాశనం చేసే గుణాలు కొబ్బరిలో పుష్కలంగా ఉన్నాయి. అలాగే ఇందులో ఉండే క్యాలరీలు కూడా చాలా తక్కువ. నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల బరువు తగ్గడానికి ఇది సాయపడుతుంది.

ఒక పరిశోధన ప్రకారం.. కొబ్బరిలో ఉండే హెచ్‌డిఎల్ కొలెస్ట్రాల్, లారిక్ యాసిడ్‌లు అధిక రక్తపోటు, కరోనరీ హార్ట్ డిసీజ్ నుండి మిమ్మల్ని రక్షిస్తాయి. అందుకే కొబ్బరి పాలు టీ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

కొబ్బరి పాల టీ రోగనిరోధక శక్తిని పెంచడంలో




కూడా సహాయపడుతుంది. కరోనా సమయంలో చాలా మంది నిపుణులు కరోనావైరస్ నుంచి రక్షణ పొందడానికి కొబ్బరి నీళ్ళు తాగాలని సూచించారు. కొబ్బరి పాలతో చేసిన టీ తాగడం ద్వారా కూడా మీరు రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు.

**కొబ్బరి పాల టీ తయారీ విధానం:**

కొబ్బరి పాల టీ తయారీ కోసం మీకు 3 గ్రీన్ టీ బ్యాగ్‌లు, 1 కప్పు కొబ్బరి పాలు, 4 కప్పుల నీరు, 2 టేబుల్ స్పూన్ల క్రీమ్, వైట్ లేదా బ్రౌన్ షుగర్ అవసరం అవుతాయి. ముందుగా టీ పాట్‌లో 4 కప్పుల నీటిని మరిగించండి. అందులో గ్రీన్ టీ బ్యాగ్స్ వేయండి. ఇప్పుడు ఒక కప్పు కొబ్బరి పాలు, మీగడ వేసి బాగా మరిగించాలి. ఆ తర్వాత కాసేపటికి గ్రీన్ టీ బ్యాగ్‌లను తొలగించండి. అనంతరం మీ రుచికి తగ్గట్టుగా చక్కెరను వేసి.. బాగా కలపండి. అంతే.. టేస్టీ అండ్ హెల్తీ.. కోకోనట్ మిల్క్ టీ రెడీ. ఈ టీని రెగ్యులర్‌తా తాగడం వల్ల మీ ఆరోగ్యం ఎంతో మెరుపడుతుంది.

Edited, Printed, Published and Owned by Puram Maheshwar, Printed at Hari Hara Art Printers, H.No.6-1,85, Toopran, Medak (Dist) Telanagana 502336. Published at H.No. 4-50/18, Kallakal (Vill), Kallakal (Po), Manoharabad (M), Medak (Dist), Telangana 502336. Editor Puram Maheshwar. RNI No. TELTEL/2006/17154

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

ఆదివారం, 14 జూలై 2024 www.prajaaswaramdaily.com 5

# ఏపీ మాజీ మంత్రిపై కేసు నమోదు!

## చంద్రబాబుపై సీదిరి అప్పలరాజు అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు



అమరావతి, జూలై 12 (ప్రజాస్వరం): రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో వైసీపీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వైసీపీ అధికారంలో ఉన్న నాడు చంద్రబాబుపై కొంతమంది నేతలు అసెంబ్లీ వేదికగా బూతులు మాట్లాడారు. ఆయన సతీమణి భువనేశ్వరి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా రాష్ట్ర ప్రజలు అందరూ చూస్తుండగా వైసీపీ నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం అప్పట్లో సంచలనంగా మారింది. అయితే, ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ చిత్తుగా ఓడటంతో సీన్ ఒక్కసారిగా మారింది. ఈ క్రమంలోనే గతంలో చంద్రబాబు మానసిక పరిస్థితి బాగోలేదని, ఆ విషయాన్ని వైద్యుడిగా తాను ధృవీకరిస్తానంటూ కామెంట్ చేశారు. అయితే, ఆ వ్యాఖ్యలపై ప్రస్తుతం టీడీపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో ఎమ్మెల్యే గౌతు శిరీష, టీడీపీ నేతలు.. మాజీ మంత్రి అప్పలరాజుపై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అప్పలరాజుపై కేసు నమోదు చేయనున్నారు.



# ట్రంప్‌పై కాల్పులు

## ఉలిక్కి పడిన అగ్రరాజ్యం

### అమెరికా మాజీ అధ్యక్షుడిపై హత్యాయత్నం

### చెవికి గాయం.. తప్పిన ప్రాణాపాయం

### ఖండించిన ప్రెసిడెంట్ బైడెన్, అన్ని పార్టీల నేతలు

### ప్రజాస్వామ్యంలో హింసకు చోటులేదు : భారత ప్రధాని

వెబ్ డెస్క్, (ప్రజాస్వరం): అగ్రరాజ్యం అమెరికా ఉలిక్కిపడే ఘటన జరిగింది. ఆ దేశ మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి అయిన డొనాల్డ్ ట్రంప్‌పై దుండగులు కాల్పులకు పాల్పడ్డాడు. పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తుండగా ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. ట్రంప్‌నకు చెవి దగ్గర తీవ్రమైన గాయమైంది. తీవ్ర రక్తస్రావమయింది. బుల్లెట్ తగిలిన విషయాన్ని గుర్తించిన వెంటనే ట్రంప్ తాను ఉన్న ప్రదేశంలో కిందకు వంగారు. అప్రతమత్తమైన భద్రతా సిబ్బంది, సీక్రెట్ సర్వీస్ ఏజెంట్స్ తక్షణమే ఆయనను అక్కడి నుంచి రక్షించి హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. కాగా ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృత్యువాతపడ్డారు.

#### గందరగోళం

అనూహ్య రీతిలో జరిగిన కాల్పుల ఘటనతో ఎన్నికల ర్యాలీలో ఒక్కసారిగా అరుపులు, కేకలతో గందరగోళం నెలకొంది. బుల్లెట్ గాయాల పాలైన ట్రంప్ చెవి, ముఖంపై రక్తం కనిపించాయి. ఒక చేతితో చెవిని పట్టుకున్నారు. కాగా ట్రంప్‌ను హాస్పిటల్‌కు తరలిస్తున్న సమయంలో ఆయన పిడికిలి బిగించి ఎన్నికల ర్యాలీలోని ప్రజలకు చూపించారు. కాగా మాజీ అధ్యక్షుడు ట్రంప్ సురక్షితంగా ఉన్నారంటూ సీక్రెట్ సర్వీస్ 'ఎక్స్' వేదికగా నిర్ధారించింది. ఆయన బాగానే ఉన్నారని, వైద్యులు ఆయనను పరిశీలిస్తున్నారని తెలియజేశారు.

అనుమానితుడు మృతి!

ట్రంప్‌పై కాల్పులకు తెగబడిన అనుమానాస్పద షూటర్ మృతి చెందినట్టు భావిస్తున్నారు. ఈ మేరకు అమెరికా మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. షూటర్‌తో పాటు పక్కనే ఉన్న మరో వ్యక్తి కూడా చనిపోయారని బట్లర్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ రిచర్డ్ గోల్డింగర్ చెప్పినట్టుగా 'వాషింగ్టన్ పోస్ట్' కథనం పేర్కొంది.

## పక్కా ప్లాన్..!

వెబ్ డెస్క్, (ప్రజాస్వరం): అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై ముందస్తు ప్లానింగ్ ప్రకారమే దాడి జరిగినట్లు అంచనా వేస్తున్నారు. సభా స్థలానికి ట్రంప్ వచ్చే సమయానికే నిందితుడు ఎదురుగా ఉన్న పైకప్పు ఎక్కి సిద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. ముష్కరుడు ఆ ఇంటిపైకి ఎక్కేందుకు నిచ్చెన ఉంది. ఈ దాడికి పాల్పడిన నిందితుడి వయసు సుమారు 20 ఏళ్లని, స్థానికుడిగానే గుర్తించినట్లు ప్రచారం జరుగుతోంది. దర్యాప్తు సంస్థలు నిందితుడి పేరును మాత్రం వెల్లడించలేదు. నిందితుడు ఏఆర్ శ్రేణి సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌తో ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆయుధాన్ని కూడా భద్రతా దళాలు స్వాధీనం చేసుకొన్నాయి. ట్రంప్‌పై కాల్పుల ఘటనను హత్యాయత్నంగానే దర్యాప్తు చేపట్టారు. ఈ విషయాన్ని ఎఫ్‌బీఐ అధికారికంగా ప్రకటించింది. ట్రంప్‌పై దాడి జరగవచ్చనే అనుమానంతోనే ఆయన సీక్రెట్ సర్వీస్ భద్రతను కొన్నాళ్ల క్రితమే మరింత కట్టుదిట్టం చేశారు.



## ఖండించిన అమెరికా రాజకీయ నేతలు

అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన డోనాల్డ్ ట్రంప్ పై కాల్పుల ఘటనను దేశాధ్యక్షుడు జో బైడెన్ తీవ్రంగా ఖండించారు. తమ దేశంలో హింసకు తావులేదని అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై పార్టీలకు అతీతంగా నేతలు ముక్తకంఠంతో ఖండించారు. ఘటనపై స్పందించిన బైడెన్ ఇలాంటి రాజకీయ హింసను ముందెన్నడూ చూడలేదన్నారు. ఇది అస్సలు తగదని, అందరూ దీన్ని ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. త్వరలో ట్రంప్ తో మాట్లాడతానని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ట్రంప్, ఆయన కుటుంబం కోసం ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ పేర్కొన్నారు. ఈ అర్థరహిత కాల్పుల ఘటనకు తీవ్రంగా ప్రభావితమైనట్టు కామెంట్ చేశారు.


దేశంలో రాజకీయ హింసకు ఎటువంటి తావు లేదని మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా అన్నారు. అసలేం జరిగిందనేది ఇంకా తెలియరాలేదని, అయితే, ట్రంప్ క్షేమంగా ఉన్నందుకు మనందరం సంతోషించాలని పేర్కొన్నారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం, సంస్కారపూరిత వాతావరణం నెలకొల్పేందుకు మనందరం పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. ఇదో పిరికపంద చర్య అని మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ వ్యాఖ్యానించారు.

సెనెట్ లో డెమాక్రటిక్ పార్టీ నేత చక్ షూమర్ కూడా ఘటనపై స్పందించారు. ట్రంప్ పై దాడి గురించి తెలిసి భయోత్పాతానికి లోనైనట్టు చెప్పారు. ఆయన క్షేమంగా ఉన్నారని తెలిసి ఊపిరిపీల్చుకున్నట్టు చెప్పారు. ట్రంప్ క్షేమంగా ఉన్నందుకు అమెరికన్లందరు దేవుడికి రుణపడి ఉన్నారని రిపబ్లికన్ నేత మిచ్ మెక్కానల్ పేర్కొన్నారు. ట్రంప్ క్షేమంగా ఉన్నందుకు ఆ దేవుడికి ధన్యవాదాలు చెబుతున్నానని హౌస్ మాజీ స్పీకర్ నాన్సీ పెలోసీ వ్యాఖ్యానించారు.

## రాజకీయాల్లో హింసకు చోటులేదు : మోదీ

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై కాల్పుల ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. తన స్నేహితుడు, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై జరిగిన దాడి పట్ల తీవ్ర ఆందోళన చెందానని అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. రాజకీయాల్లో, ప్రజాస్వామ్యంలో ఇలాంటి హింసకు చోటులేదని వ్యాఖ్యానించారు. ట్రంప్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు.

## దేశానికి మా తండ్రి లాంటి హీరో కావాలి



ట్రంప్ పై కాల్పుల విషయం తెలిసి ఆయన సంతానం కూడా తల్లడిల్లిపోయింది. అమెరికాకు ఇలాంటి ఫైటర్ కావాలి అంటూ ఎరిక్ ట్రంప్ వ్యాఖ్యానించారు. చెంపపై రక్తం కారుతుండగా పిడికిలి బిగించి గర్జిస్తున్న ట్రంప్ ఫొటోను ఆయన షేర్ చేశారు. తండ్రి ప్రాణాలు కాపాడేందుకు వేగంగా స్పందించిన సీక్రెట్ సర్వీసు అధికారులు ఇవాంకా ట్రంప్ ధన్యవాదాలు తెలిపింది. ఈ ఘటన తరువాత తన పూర్తి మద్దతు ట్రంప్ కేనని ప్రముఖ టెక ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ పేర్కొన్నారు.



# రోడ్డెక్కిన నిరుద్యోగులు

## సీఎం రేవంత్ వ్యాఖ్యలతో రగడ

### అశోక్ నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో ఆందోళన

### భారీగా ట్రాఫిక్ జామ్, తీవ్ర ఉద్రిక్తత

### తెల్లవారుజామున అరెస్ట్

హైదరాబాద్, జూలై 13 (ప్రజాస్వరం): డీఎస్సీ రద్దు చేయాలని, గ్రూప్ 2 రద్దు చేసి, గ్రూప్ 2, 3 పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ అశోక్ నగర్లో నిరుద్యోగులు ఆందోళనకు దిగారు. రాత్రంతా ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఆందోళన చేస్తున్న వారిపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై భగ్గుమన్నారు. ఈ సందర్భంగా గ్రూప్ 2, 3 పోస్టులు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, గత ప్రభుత్వం ఇచ్చినన్ని పోస్టులే ఇస్తే మిమ్మల్ని ఓటు ఓటు వేసి గెలిపించింది ఎందుకని ప్రశ్నిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అసలు పరీక్షల మీద అవగాహన ఉందా, గ్రూప్ 2, డీఎస్సీ సిలబస్ మీద అవగాహన ఉందా అని విరుచుకుపడ్డారు. బల్మూరి వెంకట్ 2023లో తమ దగ్గరికి వచ్చి మీకు ఉద్యోగాలు రావాలంటే బీఆర్ఎస్ ని ఓడ గొట్టాలని మమ్మల్ని పిలిచాడని.. ఇప్పుడు ఏ సందులో దాచుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఏ పార్టీతోనూ సంబంధం లేదని చెప్పారు. దిల్‌సుఖ్ నగర్ లోనూ నిరుద్యోగులు ఆందోళనకు దిగారు. ఇలా ఉండగా తెల్లవారుజామున ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు అదులపులోకి తీసుకున్నారు. మరోవైపు ఉదయం నుంచి ఓయూ హాస్టళ్లలో నిరుద్యోగులను పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు.



# చెన్నైలో ఎన్‌కౌంటర్

చెన్నై, జూలై 13 (ప్రజాస్వరం): తమిళనాడు బీఎస్పీ చీఫ్ ఆర్మ్ స్ట్రాంగ్ హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆర్మ్ స్ట్రాంగ్ మర్డర్ కేసులో కీలక నిందితుడైన రౌడీ షీటర్ తిరువేంగదం పోలీసుల ఎన్ కౌంటర్‌లో హతమయ్యాడు. కస్టడీ నుండి తప్పించుకుని పారిపోతుండగా పోలీసులు జరిపిన కాల్పుల్లో నిందితుడు మరణించాడు. కాగా, బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్మ్‌స్ట్రాంగ్ మర్డర్ తమిళనాడులో తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసును తమిళనాడు ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ క్రమంలోనే పోలీసులు నిందితులను గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేశారు. కీలక నిందితుడైన రౌడీ షీటర్ తిరువేంగదం పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించే క్రమంలో పోలీసుల కాల్పుల్లో మృతి చెందినట్లు ప్రకటించారు.



# నేడే తెరుచుకోనున్న జగన్నాథుడి రత్నభాండాగారం

ఒడిశా, జూలై 13 (ప్రజాస్వరం): ఒడిశాలోని పూరీ జగన్నాథుడి రత్న భాండాగారాన్ని అధికారులు నేడు తెరవనున్నారు. ఈ మేరకు జస్టిస్ బిశ్వనాథ్ రథ్ అధ్యక్షతన 16 మందితో ఏర్పాటు చేసిన కమిటీ నిర్ణయం తీసుకుంది. శ్రీక్షేత్రంలో జగన్నాథుడికి నిత్యం 119 మూలికా సేవలు జరుగుతాయి. వీటిని నిర్ణీత వేళల్లో సేవాయత్ లు చేపడతారు. ప్రస్తుతం పూరీలో రథయాత్ర జరుగుతోంది. 19వ తేదీ వరకూ జగన్నాథ, బలభద్ర, సుభద్రలు ఆలయం వెలుపల ఉంటారు. ఈ నేపథ్యంలో అధికారులు చేపట్టనున్న లెక్కింపునకు ఎన్ని రోజులు పడుతుంది? ఎవరు పాల్గొంటారు? భాండాగారం మరమ్మతులు, లెక్కింపు ఒకేసారి జరగనుందా? తదితర వివరాలు వెల్లడవ్వలేదు. భాండాగారం తలుపులు తెరవడానికి ఎంతమంది వెళతారన్న దానిపై కూడా స్పష్టత లేదు. ఈ ప్రక్రియ అంతా పూర్తి చేయడానికి మార్గదర్శకాలు జారీ కానున్నాయి. ఈసారి వివరాల నమోదును డిజిటైజేషన్ చేయిస్తామని ఒడిశా న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ పేర్కొన్నారు.